జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం | 26 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5



## దుబ్బ రాజేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి:*

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ దుబ్బ రాజా రాజేశ్వర స్వామి కళ్యాణనీకి మంగళవారం పట్టు వస్త్రాలు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సమర్పించారు. మంగళవారం రోజున సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలోని శ్రీ దుబ్బ రాజ రాజేశ్వర స్వామి స్వామి వార్లకు కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితుల కలెక్టర్ గారిని ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మనించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహా శివరాత్రి పర్వదినంగా

మిగతా 2 లో...



# తండ్రి ఆస్తికోసం... దొంగతనం...

- 70 తులాల బంగారం, 1.5 లక్షల నగదు స్వాధీనం
- 24 గంటల్లో కేసును చేదించిన పోలీసులు...
- ఐదుగురి అరెస్ట్, పరారీలో ఒకరు
- పోలీసులకు పలువురు అభినందనలు

*హుజురాబాద్, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి :*

హుజురాబాద్ లోని ప్రతాపవాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం అర్ధ రాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారం తో పాటు ఏడు లక్షలు నగదు దోసుకెల్లిన విషయం విధితమే. ఈ భారీ దొంగతనంలో పోలీస్ విచారణలో నివ్వరపోయే నిజాలు బయటపడ్డాయి. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జి వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం... కన్న కొడుకే తండ్రి ఆస్తి కోసం పథకం ప్రకారం దొంగతనం చేయించాడని పోలీస్ విచారణలో తేలిందని అన్నారు. రాఘవరెడ్డికి ఇద్దరు కుమారులు ఉన్నారని వారిలో పెద్ద కుమారుడు నాగరాజు, అతని భార్యశాలిని కలిసి తండ్రి వద్ద ఉన్న బంగారు నగలు, నగదు

మిగతా 2 లో...



## భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

కేంద్రాల నిర్వహణకు మరిన్ని సౌకర్యాలు

విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి)*

భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారుల్లో మనోవికాసం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవితా కేంద్రాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా అన్నారు. మానకొండూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో లిసి మంగళవారం సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో, భవిత కేంద్రంలోని సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. భవితా కేంద్రాల నిర్వహణకు కావలసిన అవసరాలను వారిని అడిగి తెలుసుకున్నారు.అక్కడి దివ్యంగా విద్యార్థులతో ముచ్చటించారు. టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా మాట్లాడుతూ

మిగతా 2 లో...

## కనక సోమేశ్వరుడి జాతరకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

– జాతరకు వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



2 లో...



## మహాశివరాత్రికి ముస్తాబైన శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానం

మహాశివరాత్రి సందర్భంగా 108 జంటల చేత శివ కళ్యాణానికి ఏర్పాట్లు

శివరాత్రి మరుసటి రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

*జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 25,(ప్రజాజ్యోతి)*

"సర్వరక్షకుడు ఆ ఈశ్వరుడే అన్న దృఢమైన నమ్మకం ఉంటే చాలు" ఇక నిర్వభారమూ ఆ గుట్టరాజరాజేశ్వరుడు తానే వహించగలడు" ఆ నమ్మకం తోనే" మాఘ కృష్ణ చతుర్దశి మహాశివ రాత్రి పర్వదినాన లింగరూపుడైన పరమశివుని. భక్తిశ్రద్ధలతో అభిషేకార్చనలతో పూజించి జన్మ సార్థకం చేసుకుంటారు ఆశేష

మిగతా 2 లో...



# కనక సోమేశ్వరుడి జాతరకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**– జాతరకు వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి**

**– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



మల్లాపూర్ ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి: మల్లాపూర్ మండలకేంద్రంలోని కనక సోమేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతరకు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు.దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.అనంతరం ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ ఎస్ ఐ రాజు, ఆలయ కమిటీ చైర్మన్ సంఘ గంగరాజాం, ఆలయ కమిటీ సభ్యులు తుకారం, పుష్కరి రమేష్, అధిక సంఖ్యలో శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ రాజేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



(మొదటి పేజీ తరువాయి...)

స్వామి వారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందని,ఆ దేవ దేవుడి ఆశీస్సులు, జిల్లా ప్రజానీకం పైన తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా శానిటేషన్ నిరంతరం చేపట్టాలని వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు అందించాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, డిపిఓ , మదన్ మోహన్ ,ఎమ్మార్వో ఎంపీడీవో ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# తండ్రి ఆస్తికోసం పథకం ప్రకారం దొంగతనం...

(మొదటి పేజీ తరువాయి...)



కాజేసేందుకే కుట్ర పన్ని తాను నిర్వహించే హోటల్లో పనిచేసే అమీర్ సాయం కోరినట్లు తెలిపారు. అమీర్ కూడా అంగీకరించడంతో ఒక పథకాన్ని అమలు చేయాలనుకున్నారని ఆయన తెలిపారు. అమీర్ కు బంధువైన వరంగల్ జిల్లా మల్కాపూర్ కు చెందిన సమీర్ ని ఈ దొంగతనం చేయాలని కోరడంతో సమీర్ కూడా సరే అని చెప్పి సమీర్ స్నేహితులైన మున్నా, కృష్ణ లను కలుపుకొని ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నాగరాజు నిర్వహించే హోటల్ కి సమీర్, మున్నా, కృష్ణ కలుసుకొని హోటల్లోనే దొంగతనం గురించి చర్చించుకుని సుపారి మాట్లాడుకున్నారని, అదే సమయంలో మద్యం తాగేందుకు నాగరాజు అమీర్ కు డబ్బులు మద్యం తీసుకురమ్మని చెప్పగా అమీర్ వెళ్లి తీసుకువచ్చినట్లు తెలిపారు. మద్యం తాగిన అనంతరం పథకం ప్రకారమే ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపైకి నలుగురు చేరుకొని, తనపై ఎలాంటి అనుమానం రాకూడదని నాగరాజు కూడా తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంట్లో పడుకున్నాడు. అంతా నిద్రిస్తున్న సమయంలో మరికొంత మద్యం కావాలని చెప్పడంతో అమీర్ మద్యం తీసుకువచ్చేందుకు బయటకు వెళ్తున్న సమయంలో ముందుగానే అనుకున్న విధంగా రాఘవ రెడ్డి ఇంటి ముందు ఉన్న మోటార్ ఆన్ చేసి వెళ్ళాడు. మోటార్ ఆఫ్ చేయడానికి రాఘవరెడ్డి ఇంట్లో నుంచి ఎవరైనా బయటకు వస్తే దాడికి పాల్పడవచ్చని పన్నాగం పన్నారు. వారు ఊహించినట్లే రాఘవరెడ్డి ఇంట్లో నుంచి వారి సతీమణి మోటర్ ఆఫ్ చేయడానికి తలుపు తీసి బయటకు వచ్చింది. అక్కడే మాటు వేసి ఉన్న ముగ్గురు దుండగులు వెంటనే ఆమెపై దాడి చేసి ఇంట్లోకి చొరబడ్డారు. రాఘవ రెడ్డి తో పాటు భార్య వినోద వారి కూతురు మానసలపై దాడి చేశారు. రాఘవరెడ్డి, వినోదలపై కత్తులతో దాడి చేసి వారి వద్ద ఉన్న 70 తులాల బంగారం తో పాటు 5 లక్షల రూపాయల నగదు పట్టుకొని పారిపోయారు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ రంగంలోకి దిగి పలుకోణాల్లో విచారణ జరిపారు. కరీంనగర్ నుంచి డాగ్ స్క్వాడ్ తో పాటు క్లూస్ టీం తో వివరాలు సేకరించారు. అనంతరం మూడు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఏ చిన్న ఆధారాన్ని కూడా వదిలిపెట్టకుండా క్షుణ్ణంగా పరిశీలించి చివరికి రాఘవరెడ్డి తనయుడు నాగరాజు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని నిర్ధారణకు వచ్చి అతని అదుపులో తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. దొంగతనం ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ హుజురాబాద్ పోలీసులు 24 గంటల్లోనే నిందితులను పట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంత త్వరగా సమస్యను పరిష్కరించినందుకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై మహమ్మద్ యూనస్ అలీ, సిసిఎస్ టీం సిబ్బంది సురేందర్ పాల్, సాయి అవినాష్, టెక్ టీం సిబ్బంది ప్రదీప్, సంతోష్ తోపాటు సిబ్బందిని అభినందించారు.

# భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

(మొదటి పేజీ తరువాయి...)

విద్యాశాఖ ఆధ్వర్యంలో గల రాష్ట్రంలోని అన్ని భవిత కేంద్రాల్లో ఒకే టైం టేబుల్, సిలబస్ ను నిర్ణయించి అమలు చేస్తామని అన్నారు. భవితా కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ సమకూర్చుతామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున భవిత కేంద్రాల్లో రెయిలింగ్ తో కూడిన ర్యాంపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి భవితా కేంద్రంలో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన కేంద్రంలో స్పీచ్ థెరపిస్టుని నియమించుకోవాలని, అవసరమైన సౌకర్యాలను సమకూర్చుకోవాలని తెలిపారు. భవిత కేంద్రం పరిధిలోని వి.వోలు సందర్శించి సేవలను పరిశీలించాలని అన్నారు. అన్ని భవిత కేంద్రాలకు రంగులు వేయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. అవసరమైన చోట స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను నియమించాలని కలెక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**దివ్యాంగుల పునరావాస కేంద్రం పరిశీలన**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి తో కలిసి సందర్శించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఏయే కారణాలవల్ల పిల్లలను పునరావాస కేంద్రానికి పంపిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది బోధిస్తున్న అంశాలను, ఫీల్డ్ సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



**లక్ష్యం దిశగా ముందుకు సాగాలి**

**ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా**

కరీంనగర్ లోని మల్కాపూర్ రోడ్ లో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సందర్శించారు. పాఠశాలలోని కంప్యూటర్ గదిని, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ సముదాయం, డైనింగ్ హాల్ పరిశీలించారు.అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఆత్మవిశ్వాసం ముందు వైకల్యం అడ్డురాదని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన తబలా వాయిద్యం పాటలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, విద్యాధికారి జనార్ధన్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి కి ముస్తాబైన శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవస్థానం

(మొదటి పేజీ తరువాయి...)

భక్త జనావళి అనాదిగా, ఎప్పటిలా ప్రకృతి రమణీయాలతో శోభిల్లుతూ, పట్టణాన్ని పడమర దిశగా ఉంటూ జగిత్యాల జనుల జీవనములో సుఖశాంతులను నింపుతున్న ఆ దేవదేవుని దర్శనం విశేషఫలాన్ని, అనంతమైన పుణ్యాన్ని ప్రసాదిస్తుందనుటలో సందేహం లేదు.

**స్థల పురాణం**

పూర్వకాలము జగిత్యాల పట్టణమునకు పశ్చిమ దిశయందు గుట్టపైన కల గుహ యందు మునీశ్వరులు తమ తపోసిద్దికై శివుని గూర్చి తపస్సు చేసినారు. మునీశ్వరుల తపస్సుకు మెచ్చిన శివుడు పార్వతి గణపతి సమేతముగా దర్శనమిచ్చెను. దర్శన మిచ్చిన చోటనే స్వయం భూలింగము పార్వతి గణపతి సమేతముగా వెలిసెను. ఋషులు పూజించి తపోసిద్ధిని పొందిరి అని ప్రతీతి. తరువాత కాలంలో గుట్టపై అరణ్యంలో యున్న స్వామిని చూచిన దేవాలయ అనువంశీయ వ్యవస్థాపక ధర్మకర్తల కుటుంబమునకు చెందిన పూర్వీకులు వారు అనతి కాలంలో ప్రస్తుత దేవాలయం రామదుగు శిల్పాలచే నిర్మించినారు. అప్పటి నుండి దాదాపు 112 సం.ల క్రితం నుండి స్వామి వారికి వీరశైవ ఆగమము ప్రకారం నిత్య పూజ నివేదన జరుగుచున్నది. తరువాత కాలంలో మెట్లు, భక్తులు ఉండడానికి పెద్ద ధర్మ సత్రం, శ్రీ శిరిడి సాయిబాబా మరియు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాలు నిర్మించబడి నేటి వరకు నిత్యపూజ కార్యక్రమాలు జరుగుచున్నవి. అప్పటి నుండి స్వామి వారు నిత్య నీరాజనాలు అందుకొంటూ భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీర్చే గుట్ట రాజన్నగా పిలువబడుచున్నారు.ఈ విధంగా అనేకానేక అద్భుత తత్వాలతో పరమార్థాలతో నిండి యున్న "శివరాత్రి ఉత్సవాలు" జగిత్యాల పట్టణమునకు సమీపాన ఉన్న పశ్చిమదిశలో గుట్టపై వెంచేసి "గుట్ట రాజేశ్వరుని"గా ప్రసిద్ధి పొందిన పరమేశ్వరుని సన్నిధానములో జరుగును. గుట్టపై ఉన్న స్వామికి గుట్టంత పత్రి పెట్టకపోయిన, పరమేశ్వరుని గుట్టు తెలుసుకొని అర్చన చేయడం వలన కోరిన కోరికలు సుఖ సంతోషాలతో ఉంచే ఆ రాజరాజేశ్వరుడు పట్టణానికి సమీపంలో ఉన్నందున ప్రజలు ఆనందంగా ఉంటున్నారు అని ప్రతీదీ.

**కార్యక్రమ వివరాలు**

26.2.2025 బుధవారం మహాశివరాత్రి రోజున ఉదయం 6 గంటల నుండి సర్వదర్శనం 10 గంటలకు ధ్వజారోహణము, ఏకాహవన భజన ప్రారంభం,11:45 నిమిషాలకు శివ కళ్యాణం సాయంత్రం 5 గంటలకు స్వామివారి ఊరేగింపు జగిత్యాల పట్టణ వీధులలో స్వామివారి ఊరేగింపు. రాత్రి 12:00 లకు లింగోద్భవ కాలంలో శ్రీ స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వ పూజ, భజన కార్యక్రమాలు.శివరాత్రి పర్వదినమున పట్టణ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసే సందర్భంలో సందర్భంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశాము అని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఊటూరి నాగభూషణం, పల్లెర్ల శంకర్ రావ్, నరేందుల అమర్, గుంటిమఠం జగదీశ్వర్, కొత్తపెల్లి శ్రీనివాస్, పూటూరి శ్రీలత లక్ష్మీ నరసింహ రావు ,పూటూరి భాస్కర్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కాంగ్రెస్ తోనే సాధ్యం

**మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేయండి**

**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టభద్రులకు అండగా ఉంటుంది..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

*పెద్దపల్లి ప్రతినిధి , (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 25:*





కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టభద్రులకు అండగా ఉంటుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారంపెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన వేర్వేరు సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పెద్దపల్లి అడ్వకెట్లతో , ప్రైవేట్ టీచర్ల పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ కార్యకర్తలందరూ కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని పోషించారు.పట్టభద్రులు అందరూ సానుకూలం గా స్పందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అడ్వాకెట్లు, టీచర్లు, పట్టభద్రులు మరియు గోపగాని సారయ్య గౌడ్, ఎండీ మస్త్రత్, ఉప్పు తాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూగిళ్ల మల్లన్న మరియు మధర్ థెరిస్సా కాలేజీ యాజమాన్యం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పనిచేయాలి

**కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించాలి**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

*గోదావరిఖని , ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి )*




బిఆర్ఎస్ శ్రేణులు పార్టీ పటిష్టతతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.మంగళవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ అబద్దపు హామిలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు.రానున్న రోజులు తమవే నని,గులాబీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన టిఆర్ఎస్ లోనే కొనసాగుతున్న శ్రేణుల నిబద్ధత ఎంతో గొప్పదన్నారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు.15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని,అధికార పార్టీ మోసపూరిత హామీలను గ్రామ గ్రామాన,ప్రతి ఇంటికి వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాక్షేత్రంలో టిఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాల్సిన అంశాలు,భవిష్యత్ కార్యాచరణ పై నేతలు,శ్రేణులతో కోరుకంటి చందర్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,మాజీ జడ్పిటీసీ అముల నారాయణ,మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్,పాముకుంట్ల భాస్కర్,కుమ్మరి శ్రీనివాస్,విజయ కల్వచర్ల కృష్ణ వేణీ,బాదె అంజలి,ముదాం శ్రీనివాస్,గోపు అయిలయ్య,నడిపెల్లి మురళీధర్ రావు,అచ్చే వేణు నూతి తిరుపతి,రాకం వేణ,జెవి రాజు,బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్,కాల్వ శ్రీనివాస్,చెలకలపల్లి శ్రీనివాస్,మేతుకు దేవరాజ్,కన్నూరి సతీష్ కుమార్,కొలిపాల మధుకర్ రెడ్డి,బండారి ప్రవీన్,ఆర్శనపల్లి శ్రీనివాస్,తుంగపిండి సతీశ్,మెరుగు పోశం,జక్కుల తిరుపతి,మామిడాల ప్రభాకర్,కొల లత,పిల్లి రమేష్,తోట వేణు మేడి సదానందం,బొబ్బలి సతీష్,కుడుదుల శ్రీనివాస్,మాదాసు రామమూర్తి,నిట్టూరి రాజు ,మహేందర్,ఆవునూరి వెంకటేష్,కొడి రామకృష్ణ,చల్లా రవీందర్ రెడ్డి,ఆడప శ్రీనివాస్,సత్యం సట్టు శ్రీనివాస్,వీరాలాల్,నీరటి శ్రీనివాస్,ప్రశాంత్,యాసర్ల తిమోతి,స్వప్న పాల్గొన్నారు.

## పేదల కష్టాలు తెలిసిన మేధావిని ఎన్నికల్లో గెలిపించండి

**– తీన్మార్ మల్లన్నటీం జిల్లాధ్యక్షుడు స్వామి**

*పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి 25:*



మెదక్, అదిలాబాద్, నిజామబాద్, కరీంనగర్ పట్టాభధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేదల కష్టాలు తెలిసిన అభ్యర్థిని గెలిపించాలని తీన్మార్ మల్లన్నటీం పెద్దపల్లి జిల్లాధ్యక్షుడు గుండవేణ స్వామి కోరారు. జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, పేదవర్గాల నుండి ఎదిగిన విద్యావంతుడిగా, మేధావిగా, బహుజన బిడ్డగా, 19యేళ్ళ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదలి నిరుద్యోగుల సమస్యను శాసనమండలిలో బలంగా వినిపించగల ప్రసన్న హరిక్రిష్ణకు తాము మద్దతునిస్తున్నట్లు స్వామి పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసి నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం, మెరుగైన విద్యావిధానం కోసం, బడ్జెట్ కేటాయించేలా పోరాటం చేయగల శక్తి హరిక్రిష్ణకు ఉందన్నారు. విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారంచేస్తూ, ఆస్తులు సంపాదించుకోడానికి విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని స్వామి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్, ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు నుంపెల్లి శీవదాస్, తైతరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల బంద్

*జగిత్యాల,ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి )*

తేదీ 27.02.2025 గురువారం రోజున జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తేది 25.02.2025 మంగళవారం రోజు సాయంత్రం 04.00 గంటల నుండి తేది 27.02.2025 గురువారం సాయంత్రం 04.00 గంటల వరకు జగిత్యాల జిల్లాలోని అన్ని మద్యం షాపులు, బార్ మరియు రెస్టారెంట్లు, కల్లు దుకాణములు మరియు కల్లు డిపోలు బంద్.



## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**



*సుల్తానాబాద్,ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ):*

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న అన్యువల్ స్పోర్ట్స్ మీట్ మంగళవారం ముగిసాయి. విద్యార్థులకు కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్, అథ్లెటిక్స్ మొదలైన క్రీడాంశాల లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని, ఆటలు ఆడటం వల్ల మానసికంగా, ఉల్లాసంగా ఉంటారన్నారు. చదువుతోపాటు క్రీడలపై మక్కువ చూపాలన్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా దివ్య దర్శన రావు



*కాల్వ శ్రీరాంపూర్,( ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 25:*

పెద్దపెల్లి జిల్లా ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన రావు జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇయన్నీ పలువురు శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టర్ ఎల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రంగురవి గౌరవ అధ్యక్షులు ఎం రమేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కే మనోహర్ రెడ్డి స్టేట్ కౌన్సిల్ సభ్యులు డి రవి పి సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ అంజయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి

**మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్**

*కాల్వ శ్రీరాంపూర్ (ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 25*

ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున పెద్ద రాతుపల్లి కూనారం పెగడపల్లి గ్రామంలో గల పాఠశాల శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల బ్యాంకులో పని చేస్తున్న ఉద్యోగుల ను కలిసి ప్రచారాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘూజనవేన సదయ్య మాజీ సర్పంచులు డొంకెన మొగిలి ఓరుగంటి కొమురయ్య మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆదాయపు పన్ను పై సింగరేణి ఉద్యోగులకు అవగాహన



*గోదావరిఖని , ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి )*

సింగరేణి ఉద్యోగులకు ఆదాయపన్నుపై అవగాహన కల్పించారు.మంగళ వారం గోదావరిఖని సింగరేణి అర్జీ1 జియం కార్యాలయంలో ఆదాయపు పన్ను ప్రణాళికలు,ఐసిఐసిఐ బ్యాంక్ టాక్స్ ప్లానింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్ హాజరై సింగరేణి ఉద్యోగుల ఆదాయపు పన్ను మినహాయింపు ప్లానింగ్ ఏవిధంగా చేసుకోవాలో వివరించారు.ఉద్యోగులు ఏదైనా లోన్స్,వ్యక్తిగత,హౌసింగ్,ఎడ్యుకేషన్ లోన్స్ ఇతర లోన్స్ తీసుకున్నప్పుడు దానిని ట్యాక్స్ నుండి మినహాయిపు పొందేందుకు చెప్పట్టాల్సిన ప్రణాలికలు తెలిపారు.ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ లను అనుసరించి పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడానికి జీతం ఆదాయంపై పన్ను మినహాయింపులను పాత,కొత్త పన్ను విధానంలో భేదాలను వివరించారు.పాత ఆదాయపన్ను స్లాబ్,నూతన ఆదాయపన్ను స్లాబ్ లపై వివరించారు.ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ కిరణ్ బాబు, డిజియం ఫైనాన్స్ ధన లక్ష్మి భాయి,సీనియర్ పిఒ హనుమంత రావు, సారంగపాణి ఐసిఐసిఐ బ్యాంక్ జోనల్ హెడ్ సతీష్ పాల్ రెడ్డి,రీజియనల్ హెడ్ రవీందర్ రావు,బ్రాంచ్ మేనేజర్ హుస్సేన్,సి ఎ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



*పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి ), ఫిబ్రవరి 25:*

పెద్దపల్లి మాజీ ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేత కేక్ కట్ చేపించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్య పిల్లలతో సుఖసంతోషాలతో చల్లగా వర్ధిల్లుతూ ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్ సలేంద్ర రాములు, కొయ్యడ సతీష్ ,ముత్యం లక్ష్మణ్ గౌడ్, ఉత్కము ప్రదీప్, బొంకూరి సంపత్, లవన్ కుమార్, కొయ్యడ శ్రీనివాస్ పెగడ అంజయ్య, బుర్ర నరేష్,ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దంపతులకు కేసీఆర్ ఆశీర్వాదం

*చొప్పదండి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ):*



చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ కు రవి శంకర్ దంపతులు శ్రీవారి ప్రతిమ ను అందజేశారు. కాగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ అపర భగీరథుడు, తెలంగాణ బాపూజీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దీవెనలు పొందడం ఆనందంగా ఉందని అన్నారు. వివాహ వార్షికోత్సవ సందర్భంగా పలువురు మాజీ ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీలను అణగదొక్కుతున్న కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలి

**నిరుద్యోగుల ఆశలు అడియాశలు చేసింది కాంగ్రెస్, బిజేపి**

**కార్పొరేట్ లాభాల కోసం విద్యా వ్యవస్థను బలి చేసే వారి కోసం కాదు**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో న్యాయమైన ఓటుతో మార్పుకు మద్దతివ్వాలి**

**ఓటును అమ్ముకోవద్దు, నమ్మకాన్ని గెలిపించండి**

**స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్**




*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి )*

బీసీలను అణగదొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని, కరీంనగర్-నిజామాబాద్- అదిలాబాద్-మెదక్ ఉమ్మడి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగినట్లు డాక్టర్ బండారి రాజ్ కుమార్ ప్రకటించారు. మంగళవారం నగరంలోని వైద్య వీధిలో హోటల్ రాగలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక సేవే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన డాక్టర్ రాజ్ కుమార్, కరోనా మహమ్మారి కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యసేవలు అందించానని గుర్తుచేశారు. తన సేవలను గుర్తించిన వైద్య వర్గాలు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా ఎంపికకు తనను సిఫార్సు చేశాయని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పట్టభద్రులు, నిరుద్యోగ యువతకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక మాట తప్పిందని ఆయన విమర్శించారు. ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు కూడా ఇవ్వలేని స్థితికి చేరి, పైగా పదవీ విరమణ వయసు పెంచే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికే యూనివర్సిటీల్లో బోధనా సిబ్బందికి పదవీ విరమణ వయస్సు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం అభ్యంతరకరమన్నారు. పట్టభద్రుల హక్కుల కోసం పోరాడే నా తరహా సామాన్యునికి మద్దతుగా నిలవాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. బీసీ వర్గాలు, మున్నూరు కాపు కుల సంఘం, వైద్య వర్గాలు, అనుబంధ రంగాలకు చెందిన ఉద్యోగులు తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే డబ్బు, కులం, మతం, బంధుత్వాలకు అతీతంగా నిక్కమైన మార్పుకు నాంది పలికేలా ఉండాలని పిలుపునిచ్చారు.సీరియల్ నెంబర్ 37 కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ సతీమణి డాక్టర్ సాయి కృష్ణ ప్రియా మాట్లాడుతూ, పట్టభద్రులు ఆలోచించి ఓటు వేరలన్నారు. ఓటును అమ్ముకోవద్దు. సమాజ సేవే ధ్యేయంగా పనిచేస్తున్న డాక్టర్ బండారి రాజ్ కుమార్ను మొదటి ప్రాధాన్యత ఓటుగా గెలిపించి, నైతిక విలువలకు పట్టం కట్టాలని కోరారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాన్యుల గొంతుకగా నిలిచే వ్యక్తికి అండగా నిలబడాలని పట్టభద్రులకు డాక్టర్ బండారి రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# రామంచ ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సతీష్ ఎన్నిక

**ఉపాధ్యక్షుడిగా వంటకాల రంజిత్ రెడ్డి**





*చిగురుమామిడి ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి )*

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామ ట్రాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించినట్లు సంఘం నాయకులు కొండం మహిపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా నమిలికొండ సతీష్,ఉపాధ్యక్షుడిగా వంటకాల రంజిత్ రెడ్డిలు ఎన్నికైనట్లు మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.మరి కొంతమంది కార్యవర్గ సభ్యులను సైతం ఎన్నుకున్నట్లు వివరించారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న ట్రాక్టర్స్ అసోసియేషన్ సంఘం సభ్యులకు సతీష్,రంజిత్ రెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు. ట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యుల సంతోషంలోనే కాకుండా,ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా ముందుంటామని తెలిపారు. గెలుపొందిన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడులను కొండం మహిపాల్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి,బిఆర్ఎస్ లోపాయికరి ఒప్పందం

**★ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి**

**★ పట్టభద్రులకు విజ్ఞప్తి చేసిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

*చిగురుమామిడి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి )*

బిజెపి పార్టీ,బీఆర్ఎస్ పార్టీ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకుండా బిఆర్ఎస్ పార్టీ ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని సిపిఐ భవనంలో మీడియా సమావేశంలో చాడ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి 14 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ,కెసిఆర్,కేటీఆర్ హరీష్ రావు,కవిత లాంటి ముఖ్య నాయకులు ఉన్నప్పటికీ ఎందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చాడ ప్రశ్నించారు.బిజెపి పార్టీ మతోన్మాద పార్టీ అని, కేంద్రంలో రెండవసారి అధికారంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏమి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తుందని చాడా హర్షం వ్యక్తం చేశారు.ఉమ్మడి మెదక్,నిజామాబాద్,ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలోని పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటి చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, నరేందర్ రెడ్డికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు. సుధీర్ఘ కాలంగా అల్ ఫోర్స్ స్కూల్,కాలేజీలు ఏర్పాటు చేసి లక్షలాది మంది విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దిన వుట్కూరి నరేందర్ రెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రభుత్వ,ప్రయివేట్ ఉద్యోగులను,నిరుద్యోగులను కోరారు. ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని చాడ వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేలి లక్ష్మారెడ్డి,మాజీ జెడ్పీటిసి అందే స్వామి,బోయిని అశోక్, అందే చిన్న స్వామి సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,తేరాల సత్యనారాయణ,ఇల్లందుల రాజయ్య,వల్లేపు జంపయ్య,తదితరులు పాల్గొన్నారు.






# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**– పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ 144 సెక్షన్ అమలు**





*మల్లాపూర్ ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి:*

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలు అయ్యేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.జిల్లా లోని ఎం ఎల్ సి ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పి స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు. ఈ మేరకు ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ "ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 53 పట్టభద్రులు,18 ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పోలీస్ కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డైల్ 100 నంబర్ కు సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ వెంట మెట్పల్లి సి.ఐ నిరంజన్ రెడ్డి,ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

# మహాశివరాత్రిని పురస్కరించుకొని జిల్లాలోని ఆలయాలలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి**


**పెంబట్ల (దుబ్బ రాజన్న స్వామి), మల్లాపూర్ (కనక సోమేశ్వర స్వామి ) ఆలయాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



*జగిత్యాల క్రైమ్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:*

సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిది లోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న స్వామి, మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతర కు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.జిల్లా ఎస్పీ వెంట రూరల్ సీఐ కృష్ణ రెడ్డి , సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, మల్లాపూర్ ఎస్.ఐ రాజు ఉన్నారు.

# 15 ట్రిప్పుల అక్రమ ఇసుక డంపుకి శుక్రవారం బహిరంగ వేలం





*మల్లాపూర్ ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి:*

అక్రమంగా నిలువ ఉంచిన 15 ట్రిప్పుల ఇసుకను శుక్రవారం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు మల్లాపూర్ తహసిల్దార్ వీర్ సింగ్ మంగళ వారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఈ నెల 20న మల్లాపూర్ మండలం లోని వేంపల్లి,వెంకటరావుపేట గ్రామంలోని మందోట మీద సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన 15 ట్రిప్పుల ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. కాగా శుక్రవారం ఉదయం 11 సమయంలో 15 టిప్పుల ఇసుక డంపును వేంపల్లి, వెంకట్రావుపేటలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు మల్లాపూర్ మండల తహసిల్దార్ వీర్ సింగ్ తెలిపారు. ఆసక్తి గలవారు బహిరంగ వేలం లో అధికంగా పాట పాడిన వ్యక్తులకు ఇసుక వికయించుటకు, రవాణా చేయుటకు అనుమతిని తీసుకోవాలని అన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల భాగంగా పార్కులో వాకర్స్ ను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని అభ్యర్థించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



*జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జగిత్యాల పార్క్ లో ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులు అవస్థలు

**సంవత్సర పాలన లో 56వేల ఉద్యోగాలు ఇచ్చాం**

**ఉద్యోగుల సమస్యలు పరిష్కరించా**

**కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి విద్య వ్యవస్థ పై ఎక్కువ అనుభవం**

**ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత అవకాశాలు కల్పించారు**

**నరేందర్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో సమస్యలపై ప్రశ్నిస్తారు**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:*

గత బి ఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల లో ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో 56, వేల ఉద్యోగాలు ఇచ్చిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మంగళ వారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ప్రజలకు శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శివుడి కృప కటాక్షల కోసం కుంభ మేళా పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ప్రత్యేకత సంతరించుకుంది అన్నారు 2019 కు ముందు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలో నిలిస్తే రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచారు అన్నారు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు తరపున మండలి లో ప్రశ్నించే గొంతుగా అందరి సమస్యలు చర్చకు తీసుకు వచ్చాను పలు సమస్యలు పరిష్కరించాను అన్నారు ఎమ్మెల్సీ గా నా బాధ్యత కర్తవ్యం నెరవేరే వేర్చిన సంతృప్తి ఉంది. శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీ ఏకైక సభ్యుడిగా అత్యధిక సమయాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన అని పేర్కొన్నారు సిట్టింగ్ ఎమ్మెల్సీ గా మళ్లీ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తారని భావించడం సహజం అయినప్పటికీ అసెంబ్లీ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశించిన ఫలితం పొంద, ఎం పీ ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ గెలుపొందడం నిరాశ కు గురిచేయడంతో ఎమ్మెల్సీ గా పోటీ చేసేందుకు ఆసక్తి చూపలేదు. అన్నారు ఉత్తర తెలంగాణ విద్యా వేత్త నరేందర్ రెడ్డి.. పరిచయం అవరసం లేని వ్యక్తి అనే విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎందరీకు తెలుసునానీ పేర్కొన్నారు నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో అర్హత కల్పించడం లో లక్ష మందిని తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డి కి దక్కుతుంది. తెలంగాణ ఉద్యమం నిధులు, నీళ్ళు, నియామకాల కోసం కొనసాగింది. అన్నారు ఉద్యమ సారథిగా కేసీఆర్ కు రెండు సార్లు అవకాశం ఇస్తే ఉద్యోగాలు కల్పించడంలో కేసీఆర్ విఫలం కావడం, నిరుద్యోగులు మార్పులు కోరడం తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఒక సంవత్సర కాలంలో 56 వేల ఉద్యోగాలు కల్పించినం. అన్నారు మూడేళ్ళ లో 50వేల ఉద్యోగాలు భర్తీ చేసినం అని ప్రచారం చేసుకున్నారు అన్నారు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఉద్యోగాలు భర్తీ చేసినం. అన్నారు 2008 డీ ఎస్సీ కోర్టు ఉత్తర్వులు వచ్చిన గత ప్రభుత్వం అమలు చేయలేదు. అన్నారు ఉద్యోగాల ఖాళీల భర్తీ కి అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాము. స్వయం ఉపాధి తో పాటు ఉద్యోగాల కల్పనలో భాగంగా ఉద్యోగాల నైపుణ్య పెంపు కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినం. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ప్రశ్నించే గొంతుగ మారిన. పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తారని నరేందర్ రెడ్డి అవవకాశం కల్పించారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం అందరూ కృషి చేయాలి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ హైకమండ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపరిచిన నరేందర్ రెడ్డి గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలి. యువతను ఆదుకునేందుకు నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట మరిచింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 56 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినం. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియామక ఉత్తర్వులు అందజేశారు. గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనం ఇవ్వడంలో జాప్యం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటో తారీఖు నాడు వేతనాలు ఇస్తున్నాం. పట్టభద్రులు రాజకీయాలకు అతీతంగా జీవన్ రెడ్డి నీ గెలిపించారు అని గుర్తు చేశారు. బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టి, పట్టభద్రుల పక్షాన నిలిచారు. జీవన్ రెడ్డి స్థానంలో నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించిన నేపథ్యంలో కరీంనగర్ ముద్దు బిడ్డ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనీ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ గాజంగి నందయ్య మన్సూర్ జున్ను రాజేందర్ సురేందర్ మొగిలి రమేష్ బాబు బీ రం రాజేష్ నల్ల స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

